@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || గురువారం 20, మార్చి 2025 || పేజీలు: 04

# ఐదు రెట్ల అభివృద్ధే లక్ష్యం!

## మొత్తం బడ్జెట్ ₹ 3,04,965 కోట్లు

**ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకే రూ.లక్ష కోట్లు**

**తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు**

**రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు**

**మూల వ్యయం రూ.36,504 కోట్లు**

- సమీకృత గురుకులాలకు 2900 కోట్లు ● ఇందిర గిరి జల వికాసానికి 600 కోట్లు ● ఇటీవల ప్రారంభించిన పథకాలకు కేటాయింపులు ● బడ్జెట్లో రైతులు, యువత, మహిళలకు ప్రాధాన్యం ● కూలీలకు 600 కోట్లతో ఆత్మీయ భరోసా ● ఇందిరమ్మ ఇళ్లకు ప్రాధాన్యం.. 12,571 కోట్లు ● విద్యా రంగానికి పెద్దపీట.. ఎమ్మెల్యేలకూ నిధులు ● అంచనాలకు దూరంగా పన్ను, పన్నేతర రాబడి ● కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు, వాటాల్లో ఊరట ● 2025-26 బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 19: 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రూ.3,04,965 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. అలాగే 2024-25 తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లుగా ఉంది. మూల వ్యయం రూ.36,504 కోట్లుగా ఉంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది ఫిబ్రవరిలో తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అయితే ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసింది. అన్ని సంక్షేమమే తమ ధ్యేయంగా ముందుకు సాగింది. రాష్ట్రంలో రైతులకే కాకుండా ఇతర రంగాల వారికి కూడా అధిక బడ్జెట్‌ను కేటాయించినట్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి తన ప్రసంగంలో వెల్లడించారు. మరి ఈ బడ్జెట్‌లో ఏ రంగానికి ఎంత బడ్జెట్ కేటాయించారో చూద్దాం..

ఆరు గ్యారెంటీలకు భారీగా కేటాయింపులు చేస్తూనే.. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా భట్టి బడ్జెట్‌ను వండి వార్చారు. ఆయా రంగాలకు ఉన్నంతలో కేటాయింపులు చేశారు. ప్రధానంగా కేటాయింపుల్లో మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించాలనుకుంటున్న ఫ్యూచర్ సిటీకి మాత్రం కేవలం వంద కోట్లే కేటాయిచడం విశేషం. దీంతో ఎలా ముందుకు పోతారో చెప్పలేక పోయారు. ఇకపోతే ఆదాయంలో ప్రధాన వనరు మద్యం అమ్మకాలే కావడం విశేషం. తెలంగాణ బడ్జెట్ రూ. 3,04,965 కోట్లు కాగా.. రెవెన్యూ వ్యయం రూ. 2,26,982 కోట్లు- ఉందన్నారు. ఇక, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రవేశ పెడుతూ.. డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో మహిళకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

> తెలంగాణ ఆర్థిక వ్యవస్థ మొత్తం రూ.86 లక్షల కోట్లు. పదేళ్లలో ఐదు రెట్లు అభివృద్ధి చేస్తాం. ఆ దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనే తెలంగాణ నమూనా. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో 'తెలంగాణ రైజింగ్-2050' ప్రణాళికతో ముందడుగు వేస్తున్నాం. అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందించాం. రాష్ట్రాన్ని ప్రగతి బాటలో నడిపేందుకు అందరూ సహకరించాలి.
> – భట్టి విక్రమార్క (ఆర్థిక మంత్రి)

మహలక్ష్మీ పథకం కింద బస్సుల్లో ఉచిత ప్రయాణానికి రాష్ట్ర మహిళలకు రూ.5,005 కోట్లు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 433 కోట్ల రూపాయలను మహిళలు ఆదా చేసుకుంటున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అంతేగాక ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరుపై మంజూరుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని చెప్పుకొచ్చారు. ఇక, మహిళలకు ఉద్యోగ అవకాశాల్లో కూడా దేశంలోనే అత్యధిక శాతం మన రాష్ట్రమే అవకాశాలు కల్పిస్తున్నదని వెల్లడించా రు. తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబె ట్టారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూ నిందిస్తూ ఆరోపణలు (మిగతా 2లో..)

## ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

- కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు ● ఆరు గ్యారెంటీలు గోవిందా.. గోవిందా ● నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది ● అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్ప
- బడ్జెట్‌పై ఘాటు విమర్శలు చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు



2

## భట్టి బడ్జెట్ బడా జూట్ బడ్జెట్

- అరచేతిలో వైకుంఠం.. ఆద్యంతం అబద్ధం
- బడ్జెట్ ద్వారా కాంగ్రెస్ విశ్వసనీయతను కోల్పోయింది ● గడిచిన ఏడాదిలో రాష్ట్రంలో ఎక్కడైనా ఒక్క ఇల్లు కట్టారా..?
- రుణమాఫీ అయినోళ్లు తక్కువ, కానోళ్లు ఎక్కువ.. ● బీఆర్ఎస్ ప్రభుత్వం 6,47,479 రేషన్ కార్డులు ఇచ్చింది
- మాజీ మంత్రి హరీష్ రావు



2

## అబద్ధాలు.. అంకెల గారడీ

- హామీలకు ఆచరణకు పొంతన లేని బడ్జెట్ ● అసెంబ్లీ నియోజక వర్గానికి 3,500 ఇండ్ల హామీ ఏమైంది? ● ఆసుపత్రుల్లో మందులే లేవు ఉద్యోగులను విస్మరించిన ప్రభుత్వం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



2



## క్షేమంగా భువికి చేరిన.. సునీతా విలియమ్స్

2

- 9 నెలల అనంతరం ఎట్టకేలకు అంతరిక్షం నుంచి భూమ్మీదకు చేరిన సునీతా విలియమ్స్ ● ఫ్లోరిడా సముద్ర జలాల్లో దిగిన డ్రాగన్ క్రూ కాప్సూల్ ● వైద్య పరీక్షల కోసం తరలింపు సునీతా విలియమ్స్ తరలింపు

## పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

- గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల కేటాయింపు ● అసోంలో రూ. 10,601 కోట్ల పెట్టుబడితోయూరియా కాంప్లెక్స్ ● మహారాష్ట్రలో ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణం ● కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు



న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 19: పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు- దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. అలాగే.. అస్సాంలోని నమ్రూప్‌లో రూ.10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా-యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎరువుల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి ఈశాన్య ప్రాంతంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందేందుకు ఇది ఉపయోగపడుతోందన్నారు. పగోట్‌ను (మిగతా 2లో..)



## గ్లోబల్ పెట్టుబడిదారులకు కేంద్రం తెలంగాణ

- తెలంగాణలో మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ కార్యాలయం ● రాష్ట్రానికి మరో పెద్ద పెట్టుబడి ● ఉద్యోగ అవకాశాలు.. 2,000 ఉద్యోగాలతో ప్రారంభం ● తెలంగాణలో మెక్‌డొనాల్డ్స్ విస్తరణ
- స్థానిక రైతులకు పెరుగుతున్న అవకాశాలు: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 19: తెలంగాణ రాష్ట్రానికి గ్లోబల్ పెట్టుబడుల గమ్యస్థానంగా ఎదుగుదలకు, పరిశ్రమల వృద్ధికి ఉద్యోగ అవకాశాల కల్పనలో కీలక ముందడుగు పడింది. మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడానికి ఓ కీలక ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మెక్‌డొనాల్డ్స్ చైర్మన్ సీఈఓక్రిస్ కెంప్‌జిన్స్‌కీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మధ్య కీలక చర్చలు జరిగాయి. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై అండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, ఇండియా హెడ్ దేశాంత్ కైలా పాల్గొన్నారు. మెక్‌డొనాల్డ్స్ చైర్మన్ కెంప్‌జిన్స్‌కీ మాట్లాడుతూ, "హైదరాబాద్‌ను బెంగళూరు వంటి నగరాల కంటే ముందుగా ఎంపిక చేయడానికి ప్రధా న కారణం ఇక్కడి ప్రతిభావంతులైన మానవ వనరులు, మెరుగైన మౌలిక సదుపాయాలు, జీవన ప్రమాణాలు" అని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు కానున్న మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ కార్యాలయం ప్రారంభ దశలో 2,000 ఉద్యోగాలను (మిగతా 2లో..)

# ఐదు రెట్ల అభివృద్ధే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

చేస్తున్నారు. గత ప్రభుత్వం 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రజలకు నిరాశ మిగిల్చింది. చైనా ప్లస్ వన్ వ్యూహంతో రాష్ట్రాన్నిగ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రతి మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు- చేస్తాం. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని మహిళా రైస్ మిల్లుల్లో మిల్లింగ్ చేయిస్తాం. ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తాం. మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు కేటాయిస్తాం. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఓఆర్ఆర్ ఫేజ్-2 నీటి సరఫరా ప్రాజెక్టు చివరి దశకు చేరుకుంది. ఫేజ్-2 ద్వారా హెచ్‌ఎండీఏలో విస్తరించిన ప్రాంతాలకు తాగునీరు అందిస్తాం. హైదరాబాద్‌లో సమగ్ర వరద నీటిపారుదల ప్రాజెక్టుకు రూ.5,942 కోట్లు- కేటాయిస్తాం. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. శ్రీశైలం- నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉంటుంది. 56 గ్రామాలు, 765 చదరపు కి.మీ విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీ-లో ఏఐ సిటీ-, ఫార్మా హబ్, స్పోర్ట్స్ సిటీ-, క్లీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్ జోన్లు, మల్టీ మోడల్ కనెక్టివిటీ-, ఎలక్ట్రిక్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉంటాయి. ఈ ప్రాజెక్టును ఎఫ్‌సీడీఏ పర్యవేక్షిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులిలా ఉన్నాయి. పంచాయతీరాజ్ శాఖ- రూ.31,605 కోట్లు, వ్యవసాయశాఖ- రూ.24,439 కోట్లు, విద్యాశాఖ- రూ.23,108కోట్లు,మహిళా శిశుసంక్షేమ శాకు రూ.2,862 కోట్లు,పశు సంవర్ధకశాఖ- రూ.1,674 కోట్లు, పౌరసరఫరాల శాఖ- రూ.5,734కోట్లు,కార్మికశాఖకు రూ.900 కోట్లు,ఎస్సీ సంక్షేమం: రూ40,232 కోట్లు,ఎస్టీ సంక్షేమం- రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం 11,405 కోట్లు కేటాయించారు. ఇకపోతే చేనేత రంగానికి- రూ.371 కోట్లు, మైనార్టీ సంక్షేమశాఖ- రూ.3,591 కోట్లు, పరిశ్రమలశాఖ- రూ.3,527 కోట్లు, ఐటీ- రంగం- రూ.774 కోట్లు, విద్యుత్ రంగం- రూ.21,221 కోట్లు, వైద్య రంగం- రూ.12,393 కోట్లు,పురపాలక రంగం- రూ.17,677 కోట్లు,నీటి పారుదలశాఖ- రూ.23,373 కోట్లు,రోడ్లు, భవనాల శాఖ- రూ.5,907 కోట్లు,పర్యాటక రంగం- రూ.775 కోట్లు,క్రీడలు- రూ.465 కోట్లు,అటవీ, పర్యావరణం- రూ.1,023 కోట్లు, దేవాదాయశాఖ- రూ.190 కోట్లు కేటాయించారు. ఆరు గ్యారంటీలకు- రూ.56,084 కోట్లు, రైతు భరోసా- రూ.18వేల కోట్లు,చేయూత పింఛన్లు రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు రూ.12,571 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు,గృహజ్యోతి- రూ.2,080 కోట్లు,సన్నాలకు బోనస్ రూ.1,800 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ- రూ.1,143 కోట్లు,గ్యాస్ సిలిండర్ రాయితీ- రూ.723 కోట్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా- రూ.600 కోట్లు,రాజీవ్ యువ వికాసం- రూ.6వేలకోట్లు,ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించారు.

**ఏ రంగానికి ఎంత బడ్జెట్?**

- రెవెన్యూ విభాగంలో 10,954 గ్రామస్థాయి పోస్టులు
- జనవరి 26 నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీప్రక్రియ మొదలు
- 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్



- హాస్టళ్లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీలు 200 శాతం పెంపు
- ఎకరానికి రైతుభరోసా రూ.12వేలు
- రైతు భరోసా: రూ. 18,000 కోట్లు.
- వ్యవసాయ రంగానికి : రూ.24,439 కోట్లు
- రైతుకూలీ సంక్షేమానికి ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద రూ.12వేలు
- సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నాం
- ఆయిల్‌పామ్ సాగు పెంచేందుకు సబ్సిడీలు
- త్వరలో 14,236 అంగన్‌వాడీల పోస్టుల భర్తీ
- గృహజ్యోతితో 50 లక్షల కుటుంబాలకు లబ్ధి
- రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- నియోజకవర్గానికి కనీసం 3500 ఇళ్ల నిర్మాణం
- హైదరాబాద్ నాలుగువైపులా శాటిలైట్ టౌన్‌షిప్‌లు
- రూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశాం
- 25.35లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీ
- క్రీడలు రూ.465 కోట్లు
- అడవులు.. పర్యావరణం రూ.1023 కోట్లు
- దేవదాయ శాఖ రూ.190 కోట్లు
- హెూంశాఖ రూ.10,188 కోట్లు
- చేనేత రూ.371 కోట్లు
- మైనారిటీ సంక్షేమం రూ.3591 కోట్లు
- పరిశ్రమల శాఖ రూ.3527 కోట్లు
- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూ.774 కోట్లు
- విద్యుత్ శాఖ రూ.21,221 కోట్లు
- వైద్యం, ఆరోగ్యం రూ.12,393 కోట్లు
- మున్సిపల్ పట్టణాభివృద్ధి 17,677 కోట్లు
- నీటి పారుదల శాఖ రూ. 23,373 కోట్లు
- రోడ్లు, భవనాల శాఖ రూ. 5907 కోట్లు
- పర్యాటక శాఖ రూ.775 కోట్లు
- ఎస్సీ సంక్షేమం రూ.40,232 కోట్లు
- ఎస్టీ సంక్షేమం రూ.17,169 కోట్లు
- బీసీ సంక్షేమం రూ.11,405 కోట్లు
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ.31605 కోట్లు
- మహిళా శిశుసంక్షేమం రూ.2862 కోట్లు
- పశుసంవర్ధక శాఖ రూ.1674 కోట్లు
- పౌరసరఫరాల శాఖ రూ.5734 కోట్లు
  విద్యాశాఖ రూ.23,108 కోట్లు

**బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక వ్యవస్థ భ్రష్టుపట్టింది: భట్టి**

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టారు. మూడోసారి బడ్జెట్ ను ప్రవేశపెడుతున్నారు భట్టి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా.. పార దర్శకత, జవాబుదారీతనంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సారానికి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.



## కాంగ్రెస్ నిర్లక్ష్యమే కరువు కారణం

- రైతుల కన్నీరే కాంగ్రెస్ పాలనకు నిదర్శనం
- రైతులకు నీరు ఇవ్వకపోవడం అన్యాయం
- ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి మరింత దారుణం
- కాళేశ్వరం నీళ్లు వాడకుండా రైతులను ఎండబెట్టిన కాంగ్రెస్
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 19:

రాష్ట్రంలో ఏర్పడిన కరు వుకు కాంగ్రెస్ ప్రభుత్వ అసమ ర్థతే ప్రధాన కారణమని బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ కవిత మండిపడ్డా రు. గడిచిన ఏడాది వర్షపా తం సమృద్ధిగా ఉండగా, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు మెండుగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వాటర్ మేనేజ్‌మెంట్‌లో పూర్తిగా విఫల మైందని ఆమె ఆరోపించారు. కే వలం ఎండల ప్రభావం వల్లే పం టలు ఎండిపోతున్నాయనే కాంగ్రె స్ నాయకుల వాదన సిగ్గుచేటన్నా రు. మిత్ర రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు కృష్ణా నది నుంచి రోజుకు 10వేల క్యూసెక్కుల నీటిని ఎత్తుకు పోతున్నా, తెలంగాణ ప్రభుత్వం దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆమె విమర్శించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మండలి ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించామని, ఆయకట్టు విస్తీ ర్ణాన్ని పెంచామని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తగిన విధంగా నీటిని నిర్వహించి, సకాలంలో విడుదల చేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆమె స్పష్టం చేశారు. కవిత మాట్లాడుతూ, రాష్ట్రంలోని రైతులు నీటి కోసం ఎదురుచూస్తుంటే, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు ఉన్నా వాటిని వినియోగించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీటి సమస్యను పరిష్కరించిందని, కేసీఆర్ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అమలు చేసిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవడం లేదని ఆరోపించారు. రాజకీయ ద్వేషంతో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహర్తూ, రైతులను నీటిలేకుండా పోట పెట్టడం దారుణమని మండిపడ్డారు. అదే విధంగా, నగరంలో కూడా నీటి కొరత తీవ్రమవుతుం డగా, హైదరాబాద్లో వాటర్ ట్యాంకర్ల సంఖ్య గణనీ యంగా పెరిగిందని కవిత పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని, తక్షణమే ప్రభుత్వం నీటి వనరులను సమర్థవంతంగా నిర్వ హించి, రైతులకు అవసరమైన నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశా రు. రైతుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా నీటి సమస్య తీవ్రంగా ఉండగా, వేసవి ముమ్ముందు పరిస్థితి మరింత విషమించవచ్చని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. మార్చి నెలలోనే నీటి కొరత కనిపిస్తే, ఏప్రి ల్, మే నెలల్లో రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని, ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయాలని, రైతులను కరువు బారినుంచి కాపాడాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం అణిచివేయలేదని, వాటిని పరిష్కరించేందుకు ఎటువంటి ప్రయత్నం చేయ డం లేదని ఆరోపించిన ఎమ్మెల్సీ కవిత, భవిష్యత్తులోనూ రైతుల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేశామని, వాటిని కొనసాగించేందుకు ప్రభుత్వానికి సూచనలు చేస్తున్నామని తెలిపారు. రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ, భవిష్యత్తులో కూడా బీఆర్ఎస్ ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తుందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

## భట్టి బడ్జెట్ బడా జూట్ బడ్జెట్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 19:

తెలంగాణ బడ్జెట్‌పై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు చేశారు. ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా రాజకీయ ప్రసంగం లాగా ఉందని, అందులో అసత్యాలు, అబద్ధాలు మాత్రమే ఉన్నాయని ఆరోపించారు. భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను "బడా జూట్ బడ్జెట్" అని విమర్శిస్తూ, దీనివల్ల కాంగ్రెస్ తన విశ్వసనీయతను పూర్తిగా కోల్పోయిందని అన్నారు. ఈ బడ్జెట్‌లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు, అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలకు మధ్య విపరీతమైన వ్యత్యాసం ఉందని హరీష్ రావు పేర్కొన్నారు. ముఖ్యంగా, లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చినా, ఇప్పుడు కేవలం 20 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఇస్తున్నామని ప్రకటించడం మోసం చేయడమేనని చెప్పారు. అసెంబ్లీలో జరిగిన చర్చలో 5 లక్షల రూపాయల వరకే వడ్డీ లేని రుణం వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టంగా చెప్పిందని, మిగతా మొత్తం రుణంపై వడ్డీ మహిళలే భరిస్తున్నారని విమర్శించారు. అలాగే, పేద విద్యార్థుల కోసం ప్రకటించిన స్కూల్ యూనిఫాం కుట్టించేందుకు రూ.75 ఇస్తామని చెప్పినా, గత బడ్జెట్‌లోనూ ఇదే మాట చెప్పారని, నిజానికి ప్రభుత్వం అందిస్తున్నది కేవలం రూ.50 మాత్రమేనని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కాంగ్రెస్ ఆరోపించిన సంగతి గుర్తుచేస్తూ, తమ ప్రభుత్వం మొత్తం 6.47 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసిందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు వాగ్దానాలు చేయడం ఒక విషయం అయితే, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేసినట్లేనని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుపై ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూసినప్పటికీ, ఈ బడ్జెట్‌లో అవి అమలవుతున్నట్లుగా ఎక్కడా కనిపించలేదని విమర్శించారు. ముఖ్యంగా, మహిళలకు రూ. 2,500 అందించే మహాలక్ష్మి పథకం గురించి ఏ చిన్న ప్రస్తావన కూడా చేయలేదని ఆరోపించారు.

పింఛన్ల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని హరీష్ రావు అన్నారు. కొత్తగా ఎలాంటి పింఛన్లు మంజూరు చేయలేదని, ఉన్నవాటిని కూడా రెండు నెలలు ఆపేశారని అన్నారు. మొత్తం 1.5 లక్షల పింఛన్లు తగ్గిపోయాయని, వృద్ధులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఎయిడ్స్ రోగులను కూడా మోసం చేసినట్లయిందని పేర్కొన్నారు. అలాగే, రైతులకు రుణమాఫీ పూర్తిగా జరుగలేదని, రెండు లక్షల లోపు ఉన్న రైతులకు కూడా మాఫీ జరగలేదని చెప్పారు. భూముల అమ్మకం విపరీతంగా పెరిగిందని, మద్యం ద్వారా ఆదాయం పెంచే ప్రయత్నం చేస్తున్నదని హరీష్ రావు విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రూ. 23 వేల కోట్ల నాన్-టాక్స్ రెవెన్యూను, కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 32,618 కోట్లకు పెంచిందని తెలిపారు. మైనారిటీ సంక్షేమానికి గాను గతంలో ప్రకటించిన మూడు వేల కోట్ల రూపాయలు కూడా ఖర్చు చేయలేదని, మైనారిటీ మంత్రి లేకపోవడం కూడా న్యాయమా అని ప్రశ్నించారు. తెలంగాణలో పేదల కోసం ఇళ్ల నిర్మాణం పేరుతో గత బడ్జెట్‌లో రూ. 22,500 కోట్లు కేటాయించినా, ఇప్పటి వరకు ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని హరీష్ రావు అన్నారు. ఈసారి కూడా అదే హామీలను మళ్లీ పునరావృతం చేశారని ఆరోపించారు. ఉపాధి హామీ పథకం నిధుల విషయంలో కూడా అంకెల గారడీ చేసి ప్రజలను మోసం చేస్తున్నారని చెప్పారు. హరీష్ రావు తన ప్రసంగం ముగిస్తూ, ఈ బడ్జెట్ పూర్తిగా అబద్ధాల మేళావగా, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైనదని ఆరోపించారు. బడ్జెట్‌లోని సంఖ్యలు నిజ జీవితంలో ఎలాంటి మార్పు తేవనివని, ప్రజలకు మేలుచేసే విధంగా కాకుండా, కేవలం గాలిలో కట్టిన మహలులా ఉన్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక స్థితి మరింత దారుణంగా మారిందని, ప్రజలను మోసం చేయడమే కాకుండా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారని పేర్కొన్నారు.

## ఊసరవెల్లి ముదిరితే రేవంత్



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలో కరవు తీవ్రంగా ప్రభావం చూపించడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అసెంబ్లీ ప్రాంగణంలో ఆందోళన నిర్వహించారు. ఎండిన వరితో ప్రాంగణానికి చేరుకున్న నాయకులు, రాష్ట్రంలో సాగునీటి వ్యవస్థ దారుణంగా దిగజారిందని విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ఖండిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఆయన మాట్లాడుతూ, "ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువు. రాష్ట్రవ్యాప్తంగా లక్షల ఎకరాల పంటలు ఎండిపోతున్నాయని, దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతకానితనం, ముందుచూపులేని పాలన ప్రధాన కారణమని" అన్నారు.

**రైతులకు ప్రభుత్వం చేయాల్సిన సహాయం..**

కేటీఆర్ మాట్లాడుతూ, రైతులకు తక్షణ సహాయం అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని, ఎండిపోయిన ప్రతి ఎకరానికి రూ. 25,000 పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో రైతులకు నష్టపరిహార నిధులు కేటాయించాలని స్పష్టం చేశారు. సాగునీటి నిర్వహణ పూర్తిగా విఫలమైన తీరును ప్రస్తావిస్తూ, తక్షణమే నీటి ప్రాజెక్టులను పునరుద్ధరించాలని కోరారు. కేటీఆర్, మేడిగడ్డ ప్రాజెక్టులో నీటి నిల్వలు తగ్గిపోవడం, రైతులకు తగినన్ని నీటి వనరులు అందించలేకపోవడంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టారు. "కాళేశ్వరం ప్రాజెక్టులో ఇసుక దోపిడీ జరుగుతోంది. ప్రభుత్వం బ్రోకర్ల మాదిరిగా వ్యవహరిస్తోంది" అంటూ విమర్శించారు. గోదావరి పరివాహక ప్రాంతంలో భారీగా పంటలు ఎండిపోతున్నా, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 480 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో కనీసం చలనం చూపించడం లేదని ఆరోపించారు. "రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నది. మేము రైతులకు అండగా నిలిచి, ప్రభుత్వాన్ని ఒత్తిడికి గురి చేస్తాము" అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో కృష్ణా జలాలను సద్వినియోగం చేసుకోలేకపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. "22% కృష్ణా నీరు కూడా వాడకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం" అన్నారు. దేవాదుల పంప్‌హౌస్ నిర్వహణ కోసం కేవలం రూ. 6 కోట్లు ఖర్చు పెట్టకపోవడం వల్ల, లక్షల ఎకరాల పంట దెబ్బతిన్నదని పేర్కొన్నారు. "ఈ ప్రభుత్వం రైతులను పట్టించుకునే ప్రసక్తే లేదు. ప్రభుత్వానికి నైతికత లేకపోవడం వల్లే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు" అన్నారు. కేసీఆర్ మీద ఉన్న వ్యక్తిగత ద్వేషంతో రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్యం చేశారని ఆరోపించారు. రైతులకు అండగా బీఆర్ఎస్ నేతలు త్వరలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేపట్టనున్నట్లు ప్రకటించారు. "ప్రతి ఎకరానికి నష్టపరిహారం కల్పించేవరకు, రైతులకు న్యాయం జరిగేవరకు మా పోరాటం ఆగదు" అని కేటీఆర్ ప్రకటించారు. తెలంగాణలో సాగునీటి సమస్య, కరువు ప్రభావం తీవ్రంగా ఉండగా, దీనిపై రాజకీయ ఆరోపణలు మరింత పెరిగాయి. రైతులకు తక్షణ సహాయం అందించాలన్న డిమాండ్లు పెరుగుతున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచిచూడాల్సి ఉంది.

## అంచనాలు భారీ.. అమల్లో మాత్రం సారీ

- బడ్జెట్‌లో మోసమే ఎక్కువ.. అభివృద్ధి నామమాత్రం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 19:

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌పై తీవ్ర విమర్శలు చేశారు. బడ్జెట్ అంచనాలు భారీగా ఉన్నప్పటికీ, వాటిని అమలు చేసే దిశగా స్పష్టమైన చర్యలు లేవని ఆయన వ్యాఖ్యానించారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన, రాష్ట్ర ప్రభుత్వం హామీలను నెరవేర్చలేమని ముందే గ్రహించి, ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. బడ్జెట్‌లో ప్రతీ రంగాన్నీ మోసం చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధిని పక్కనపెట్టి, ఎన్నికల హామీలకే ప్రాధాన్యత ఇచ్చిన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలయ్యే వరకు తాము ఒప్పుకునేది లేదని, ప్రజలకు వాస్తవ లబ్ధి జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఇక రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2025-26 సంవత్సర బడ్జెట్ మొత్తం రూ.3,04,965 కోట్లుగా ఉంది. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు కాగా, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా కేటాయించారు. బడ్జెట్‌లో అత్యధిక భాగం పంచాయతీరాజ్ శాఖకు రూ.31,605 కోట్లు, వ్యవసాయ శాఖకు రూ.24,439 కోట్లు, విద్యా శాఖకు రూ.23,108 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.40,232 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.21,221 కోట్లు, నీటి పారుదల శాఖకు రూ.23,373 కోట్లు కేటాయించారు. ముఖ్యంగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు రూ.56,084 కోట్లు కేటాయించడంతో పాటు, మహిళా, శిశు సంక్షేమానికి రూ.2,862 కోట్లు, పౌర సరఫరాల శాఖకు రూ.5,734 కోట్లు, రైతు భరోసాకు రూ.18,000 కోట్లు, చేయూత పింఛన్ల కోసం రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.12,571 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు, గృహజ్యోతి పథకానికి రూ.2,080 కోట్లు కేటాయించారు. అయితే, బడ్జెట్‌లో కేటాయింపులు ఎంత భారీగా ఉన్నా, వాటిని అమలు చేసే విధానంపై స్పష్టత లేదని, ఆర్థిక పరిస్థితులను లెక్కలోకి తీసుకోకుండా పెద్ద సంఖ్యలో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు.

## గ్లోబల్ పెట్టుబడిదారులకు కేంద్రం తెలంగాణ



(మొదటి పేజీ తరువాయి..)

కల్పించనుంది. ఇది రాష్ట్రంలో ఉద్యోగావకాశాలను పెంచడమే కాకుండా, యువతకు అంతర్జాతీయ స్థాయిలో పనివిధానాలను నేర్చుకునే అవకాశం ఇస్తుంది.

తెలంగాణ ప్రభుత్వం గత 15 నెలలుగా అమలు చేస్తున్న స్కిల్లింగ్ ప్రోగ్రామ్స్ గురించి ముఖ్యమంత్రి మెక్‌డొనాల్డ్స్ ప్రతినిధులకు వివరించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా గ్లోబల్ కార్యాలయానికి మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా రెస్టారెంట్ కార్యకలాపాలకు అవసరమైన నైపుణ్య ఉద్యోగులను అందించేందుకు రాష్ట్రం సిద్ధంగా ఉందని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం మెక్‌డొనాల్డ్స్ తన భారతీయ వ్యాపార భాగస్వామి ద్వారా తెలంగాణలో 38 అవుట్‌లెట్లు నడుపుతోంది. ప్రతి సంవత్సరం 3-4 కొత్త అవుట్‌లెట్లు, ముఖ్యంగా టియర్-2 మరియు టియర్-3 నగరాల్లో ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. మెక్‌డొనాల్డ్స్ అవసరమైన వ్యవసాయ ఉత్పత్తులన్నీ స్థానిక రైతుల నుంచే సరఫరా చేయాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. ఇది రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తుందని తెలిపారు. ఇదొక చారిత్రక ఒప్పందంగా పేర్కొంటూ, తెలంగాణ ప్రభుత్వం మెక్‌డొనాల్డ్స్ సంస్థతో మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, మరియు ఉద్యోగ అవకాశాల విషయాలలో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది.

## అబద్ధాలు అంకెల గారడీ

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 19:

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బడ్జెట్‌ను పరిశీలిస్తే, గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చుల మధ్య పొంతన లేదని, ప్రజలను మోసం చేసేందుకు ప్రభుత్వం దాన్ని సాధనంగా ఉపయోగించుకుందని ఆయన ఆరోపించారు. బండి సంజయ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీలను పవిత్ర గ్రంథంగా పేర్కొన్నప్పటికీ, అధికారంలోకి రాగానే వాటిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. "ఈ బడ్జెట్ ఆచరణ సాధ్యం కాని అబద్ధాలు, అంకెల గారడీ, 6 గ్యారంటీలను పాతరేసేలా ఉందని స్పష్టంగా తెలుస్తోంది" అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో మహిళలకు నెలనెలా 2,500, తులం బంగారం, స్కూటీ పంపిణీపై గత బడ్జెట్‌లోనూ, తాజా బడ్జెట్‌లోనూ నయా పైసా కేటాయించలేదని ఆయన ఆరోపించారు.

## క్షేమంగా భువికి..

ఫ్లోరిడా, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 19: ఇన్నాళ్లుగా యావత్ ప్రపంచం ఎదుర్కొన్న ఉత్కంఠకు శుభం కార్డు పడింది. 9 నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ సురక్షితంగా భూమి మీద దిగారు. భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3.27 గంటల సమయంలో వారు ప్రయాణిస్తున్న డ్రాగన్ క్రూ కాప్సూల్ ఫ్లోరిడా తీరానికి సమీపంలోని సముద్రజలాల్లో పారాషూట్‌ల సాయంతో సురక్షితంగా దిగింది. సునీతా, బుచ్‌లతో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు కూడా వచ్చారు. తొలుత సునీతా, బుచ్‌ను నాసా సిబ్బంది జాగ్రత్తగా క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకొచ్చారు. అనంతరం వారిని వైద్య పరీక్షల కోసం స్ట్రెచ్చర్లపై తరలించారు. ఐఎస్ఎస్‌లోని సూక్ష్మస్థాయి గురుత్వాకర్షణ శక్తిలో ఎక్కువ సమయం గడిపినందుకు ఇద్దరు వ్యోమగాములు బలహీనంగా మారారని నిపుణులు చెబుతున్నారు. కండరాలు క్షీణించడం, సరిగా నిలబడలేక బ్యాలెన్స్ కోల్పోవడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. ఇక సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించి 2013లో వచ్చిన హాలీవుడ్ మూవీ గ్రావిటీ- సినిమాకు గుర్తుకుతెచ్చింది. 2013లో హాలీవుడ్ నుంచి వచ్చిన సైన్స్ ఫిక్షన్ చిత్రం గ్రావిటీ. ఈ సినిమాలో హాలీవుడ్ హీరోయిన్ సాండ్రా బుల్లక్ కథానాయికగా నటించగా.. అల్ఫోన్సో కారోన్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమా క్లైమాక్స్‌లో సాండ్రా బుల్లక్ అంతరిక్షం నుంచి భుమికి ల్యాండ్ అయిన సన్నివేశం ప్రస్తుతం సునీత విలియమ్స్ ల్యాండింగ్‌ను గుర్తుకుతెస్తుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక ప్రాథమిక వైద్య పరీక్షల అనంతరం వారిని హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలిస్తారు. అక్కడ కొన్ని రోజుల పాటు వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిశితంగా గమనిస్తారు.

## పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి..)

మహారాష్ట్రలోని చౌక్‌తో అనుసంధానించడానికి రూ.4,500 కోట్ల పెట్టుబడితో 6 లేన్ల యాక్సెస్-కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైస్పీడ్ నేషనల్ హైవే నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని పేర్కొన్నారు. యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు చార్జి లేకుండా చేస్తున్నామన్నారు. మరోవైపు మహారాష్ట్రలో రూ.4,500. 62 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు వెల్లడించారు.ఈ రహదారి సరకు రవాణాలో ఎంతో ప్రయోజనకార ప్రాజెక్టుగా మారనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం

## పొంతన లేని కేటాయింపులతో గారడీ

## 6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్ రూపం

## కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 19:



రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే...డొల్ల అని తేలిపోయింది. ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందని, మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే... అబద్దాలు...అంకెల గారడీ...6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు బండి సంజయ్. ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు- స్పష్టంగా కన్పిస్తోందన్నారు. అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ ను సాధనంగా ఉపయోగించుకోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. పైగా 10 సార్లు చెబితే అబద్దమే నిజమైతుందనే నానుడిని బడ్జెట్ లో ప్రస్తావించిన కాంగ్రెస్ ప్రభుత్వం.... అదే ఒరవడిని కొనసాగించడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇదని, 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అదికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు- తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు- బడ్జెట్ లో గొప్పలు చెప్పిన ప్రభుత్వం... అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేదని ఆయన వ్యాఖ్యానించారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొన్న హామీలను పూర్తిగా గాలికొదిలేసినట్లు- ఈ బడ్జెట్ తో తేటతెల్లమైంది. మహిళలకు నెలనెలా రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ- ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ గత బడ్జెట్ లోనూ నయాపైసా కేటాయించలేదు. ఈ బడ్జెట్ లోనూ ఆ ప్రస్తావన తీసుకురాకపోవడం దుర్మార్గం. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు నెలనెలా రూ.4 వేల నిరుద్యోగ భ్రుతి ఇచ్చే అంశంపై బడ్జెట్ లో కేటాయింపులు జరపకపోవడం సిగ్గు చేటు-. ఇక విద్యా భరోసా ప్రస్తావనే లేదు. వృద్దుల పెన్షన్ పెంపును ప్రస్తావించకుండా వారిని గాలికొదిలేసింది. నేటి బడ్జెట్ కేటాయింపులను చూస్తుంటే...కాంగ్రెస్ తిరోగమమన పాలనకు నిలువుటద్దం ఈ బడ్జెట్ అని తేలిపోయింది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 420కిపైగా హమీల్లో 10 శాతం కూడా అమలయ్యే అవకాశం కన్పించడం లేదన్నారు.

గత ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 91 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలోకి వచ్చేసరికి రూ.2 లక్షల కోట్లు- కూడా ఖర్చయిన దాఖలాల్లేవు. కోతలు కోయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ ను మించిపోయింది. గతంలో దళిత బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం 2023లో రూ.17 వేల కోట్లకు పైగా కేటాయించినా....ఆచరణలో మాత్రం నయాపైసా ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిన నడుస్తోంది. గత బడ్జెటట్ లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున నిర్మిస్తామని పేర్కొంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే రూ.7,500 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి నయా పైసా ఖర్చు చేయలేదు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు. గత ఆర్థిక సంవత్సరంలో వైద్య రంగం అస్తవ్యస్తంగా మారింది. ఆసుపత్రుల్లో మందులిచ్చే పరిస్థితి లేదు. నేతన్నలను పూర్తిగా వంచించేలా బడ్జెట్ లో కోత విధించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం ఏర్పాటు- ఊసు లేదు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం స్విగ్గీ, జొమాటో, అమెజాన్ వంటి సంస్థల్లో పనిచేసే గిగ్ వర్కర్స్ కు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని నిర్ణయిస్తే.... తెలంగాణలో గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు- చేసి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకపోవడం సిగ్గు చేటు-. ఇక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఈ బడ్జెట్ లో పూర్తిగా విస్మరించింది. ఉద్యోగుల డీఏలు, పెండింగ్ సమ్మలు, పీఆర్సీ ప్రస్తావనే లేదన్నారు. కులగణన పేరుతో బీసీ రిజర్వేషన్లలో కోత విధించిన పార్టీ బడ్జెట్ కేటాయింపుల్లోనూ బీసీ కులాల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో దళితులకు రూ.12 లక్షల చొప్పున ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ... బడ్జెట్ లో కనీసం ఆ ప్రస్తావన కూడా తీసుకురాకపోవడం సిగ్గు చేటన్నారు. తెలంగాణలో వైద్య, విద్యా రంగాల దుస్థితి దారుణంగా ఉంది. సర్కారీ ఆసుపత్రుల్లో సూది, మందులు, కాటన్ కూడా లేక అల్లాడుతుంటే నిధులు పెంచకుండా పేద రోగులను గాలికొదిలేసింది. ఎన్నికల్లో విద్యకు పెద్ద ఎత్తున కేటాయింపులు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ నేతలు బడ్జెట్ కేటాయింపులను చూస్తే పొంతనే లేదు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారు. రైతు సంక్షేమ రాజ్యంగా మారుస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నేతలు... రైతు రాబందు రాజ్యంగా మార్చేలా బడ్జెట్ కేటాయింపులు చేయడం దుర్మార్గం. 20 లక్షల మందికి పైగా రైతులకు నేటికీ రుణమాఫీ కాలేదు. అయినప్పటికీ బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకుండా రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది రైతు కుటు-ంబాలను దారుణంగా వంచించింది. కోటి మంది రైతు కూలీలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం ఇస్తామని హామీనిచ్చిన ప్రభుత్వం.... వాటికి కేటాయింపులు జరపకపోగా సిగ్గు లేకుండా అబద్దాలను వల్లించడం దారణం అన్నారు. ఆదాయ, వ్యయాలను చూస్తుంటే అప్పులు చేయడం, ఆస్తులు అమ్మడం తప్ప మరో మార్గం లేదన్నట్లు-గా కాంగ్రెస్ పాలన మారింది. కేసీఆర్ ప్రభుత్వం ఏటా రూ.67 వేల కోట్ల అప్పు చేస్తే... రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15 నెలల్లోనే రూ.1.58లక్షల కోట్లు అప్పు తీసుకురావడాన్ని చూస్తుంటే..... అప్పులు చేయడంలో, ఆస్తుల అమ్మడంలో, దివాళా తీయడంలో, ప్రజలపై భారం మోపడంలో, అబద్దాలను ప్రచారం చేయడంలో, అవినీతి, దోపిడీలో కేసీఆర్ ప్రభుత్వాన్ని మించిపోయినట్లు- కన్పిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 6 గ్యారంటీల అమలు కోసం ఈ బడ్జెట్ లో కేటాయింపులను చేసేలా సవరణలు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. అట్లాగే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులకు, వాస్తవిక ఖర్చు వివరాలతోపాటు- కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది బడ్జెట్ కేటాయింపులు, వాస్తవిక ఖర్చు వివరాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నామని బండి సంజయ్ అన్నారు.



# 15 నెలలు దాటినా హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : కేటీఆర్

హైదరాబాద్,మార్చి19(నేటి ఫోకస్‌న్యూస్):

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని మాజీమంత్రి కేటీఆర్ మండిపడ్డారు. సన్నబియ్యం కొంటామని చెప్పి ఇప్పటి వరకు ఆ ఊసే లేదని అన్నారు. ప్రజలకు రేషన్ బియ్యం ఇవ్వడంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఇచ్చిన హామీల్లో ఏదీ కూడా అమలు జరగడంలేదని.. అన్నింటిలో కటాఫ్‌లే అంటూ ఫైర్ అయ్యారు. సన్న బియ్యం అంటూ ఊదరగొట్టి ఉన్న బియ్యం కూడా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం అంటూ మాజీ మంత్రి ఎక్స్ వేదికగా మరోసారి మాటల తూటాలు పేల్చారు. కొండనాలికకు మందేస్తే ఉన్న నాలిక ఊడింది అన్నట్టు - సన్నబియ్యం కోసం చూస్తే దొడ్డుబియ్యం కూడా ఇయ్యలే అంటూ ఫైర్ అయ్యారు. రైతుల నుంచి సన్నాలు కొన్నది లేదని.. సన్నాలకు బోనస్ రూ.500 ధర ఇచ్చింది లేదన్నారు. మార్చి నుంచి పేదలకు సన్నబియ్యం అని ప్రకటనలు ఇచ్చి.. పదో తేదీ దాటినా పేదలకు రేషన్ బియ్యం కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వం అని అన్నారు. గురుకులాల్లో విద్యార్థులకు బుక్కెడు బువ్వ పెట్టని కాంగ్రెస్ సర్కార్.. సామాన్యులకు రేషన్ బియ్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని విరుచుకుపడ్డారు. లక్ష 54 వేల మెట్రిక్ టన్నులకు గాను రేషన్ దుకాణాలకు కేవలం 62 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేసి ఇందిరమ్మ ప్రభుత్వ చేతులు దులుపుకుందన్నారు. కొత్త ఏడాది ఉగాదికి సన్నబియ్యం అని సన్నాయి నొక్కులు నొక్కి ఉన్న బియ్యం ఊడబీకింది కాంగ్రెస్ ప్రభుత్వమంటూ మండిపడ్డారు. ప్రజాపాలన అంటే పస్తులేనా అని.. ఇందిరమ్మ రాజ్యం అంటే రేషన్ బియ్యం ఎగ్గొట్టుడేనా అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశ్నల వర్షం కురిపించారు.

# గ్రామీణ రోడ్లకు టోల్‌చార్జీలు..?

హైదరాబాద్,మార్చి19(నేటి ఫోకస్‌న్యూస్):

హైవేలపై ప్రయాణించేటప్పుడు వసూలు చేసే టోల్ ఛార్జిని.. ఇక నుంచి గ్రామీణ ప్రాంతాల్లో కూడా వసూలు చేసే అవకాశం ఉంది. ఎందుకంటే.. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూస్తే అర్థమవుతుంది. రాష్ట్రంలోని రహదారులను హైబ్రిడ్ అన్యూటీ మోడల్ ద్వారా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు భట్టి విక్రమార్క తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ మోడల్లో 40 శాతం ప్రభుత్వ నిధులతో, 60 శాతం ప్రైవేట్ డెవలపర్ల పెట్టుబడితో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. హైబ్రిడ్ అన్యూటీ మోడల్‌లో 2028 వరకు 17 వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారులను సుమారు రూ. 28 వేల కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 769.35 కిలోమీటర్ల పొడవు కలిగిన రహదారుల నిర్మాణానికి రూ. 3,725.22 కోట్ల మేర పరిపాలనా అనుమతులు జారీ చేసింది. వీటిలో 55 కి.మీ. పొడవు కలిగిన రహదారులు, 9 వంతెనల నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అనుసంధానానికి వీలుగా, ప్రతి పంచాయతీకి బీటీ రోడ్డు ఉండేలా రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పాడైపోయిన రహదారుల మరమ్మతులు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# రైళ్లపై దాడుల్లో 7,971 కేసులు నమోదు

## ధర్మపురి అర్వింద్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ జవాబు

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 19:



వందేభారత్ సహా ఇతర రైళ్లపై రాళ్ల దాడులకు సంబంధించి 2023 నుంచి ఫిబ్రవరి 2025 వరకు మొత్తం 7,971 కేసులు నమోదైనట్లు- రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. వీటికి సంబంధించి 4,549 మందిని అరెస్టు చేశామని చెప్పారు. రాళ్ల దాడుల ఘటనల వెనక ఉన్న కారణాలను తెలుసుకోవడం కోసం నిజనిర్ధరణ కమిటీ నుంచి నివేదిక కోరిందా? అని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి ఈ సమాధానం ఇచ్చారు. ఫిబ్రవరి 2025 వరకు వందేభారత్ సహా వివిధ రైళ్లపై 7,971 రాళ్ల దాడుల ఘటనలు చోటుచేసుకున్నాయి. నిబంధనల ప్రకారం ప్రతికేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నాం. ఈ ఘటనలకు పాల్పడిన వారిలో ఇప్పటివరకు 4,549 మందిని అరెస్టు చేశాం' అని రైల్వే మంత్రి వెల్లడించారు. ఈ దాడుల వల్ల దెబ్బతిన్న రైళ్ల మరమ్మతుల కోసం రూ.5.79 కోట్లు- ఖర్చు చేశామన్నారు. ఈ తరహా ఘటనలు నియంత్రించేందుకు జీఆర్పీ, జిల్లా పోలీసులు, స్థానిక అధికారులతో కలిసి ఆర్పీఎఫ్ పని చేస్తోందని రైల్వే మంత్రి పేర్కొన్నారు. రాళ్ల దాడుల వల్ల కలిగే పర్యవసానాలను తెలియజేస్తూ ట్రాకులకు సమీపంలోని నివాస ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. సంఘ వ్యతిరేక శక్తులపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేశామన్నారు. అన్ని రాష్ట్రాల్లో రాష్ట్రస్థాయి భద్రతా కమిటీలు కూడా ఏర్పాటు- చేశామన్నారు. రవాణా రంగానికి సంబంధించి హైపర్‌లూప్ అనేది ఇప్పుడే అభివృద్ధి చెందుతోన్న సాంకేతికత అని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం ఇది ప్రారంభ దశలో ఉందని, సాంకేతిక, భద్రతాపర ప్రమాణాలను అంతర్జాతీయంగా రూపొందించాల్సి ఉందని చెప్పారు. 'హైపర్‌లూప్ ఇతర రవాణా వ్యవస్థల కంటే వేగంగా మరింత శక్తి సామర్థంతో, స్థిరంగా ఉంటుందని అంచనావేస్తున్నారు. హైపర్‌లూప్ -టె-క్నాలజీలో ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు- చేసేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ పరిధిలోని రిసెర్చ్ డిజైన్స్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్,ఐఐటీ- మద్రాస్‌తో ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేసిందని చెప్పారు. ఇందుకోసం రూ.20.89 కోట్ల నిధులను కేటాయించినట్లు- తెలిపారు. హైపర్‌లూప్ ను అయిదో రవాణా విధానంగా అభివర్ణిస్తారు. ఇది సుదూర ప్రయాణాలకు ఉద్దేశించిన హైస్పీడ్ రవాణా వ్యవస్థ. ఇందులో శూన్యంతో కూడిన గొట్టాలు ఉంటాయి. వీటిలో రైలు బోగీలను పోలిన పాడ్‌లు ప్రయాణిస్తాయి. ఈ విధానంలో మ్యాగ్నెటిక్ లెవిటేషన్ సాంకేతికతను ఉపయోగిస్తారు. ఫలితంగా పాడ్‌ల దిగువ భాగం.. పట్టాలను తాకకుండా దాదాపు అంగుళం మేర గాల్లో ఎగురుతుంటాయి. దీనికితోడు ఇవి ప్రయాణించే గొట్టాల్లో గాలి దాదాపుగా లేకపోవడం వల్ల రాపిడి, వాయు నిరోధకతకు తావుండదు. గంటకు వెయ్యి కి.మీ. వేగాన్ని ఈ పాడ్‌లు అందుకునే వీలుందని వివరించారు.

# వైకాపాకు మరో షాక్

## ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా

## రాజీనామా పత్రం స్పీకర్‌కు అందచేత

## పార్టీకి కూడా రాజీనామా చేస్తానని ప్రకటన

అమరావతి,మార్చి19(నేటి ఫోకస్‌న్యూస్):

వైసీపీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా ఇప్పుడు అసెంబ్లీలో హాట్‌టాపిక్‌గా మారింది. వైసీపీకి రాజీనామా చేసిన మర్రి.. శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను కోరారు. మర్రి రాజశేఖర్ పదవీకాలం 2029 వరకూ ఉంది. వైసీపీకి రాజీనామా చేసిన ఆయన త్వరలో తెలుగుదేశం (ుఉ) గూటికి వెళ్లనున్నట్లు- తెలుస్తోంది. అయితే.. రాజీనామాకు సిద్ధమైన రాజశేఖర్‌ను బుజ్జగించేందుకు ప్రయత్నించారు వైసీపీ నేతలు. రాజీనామాను ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కోరారు. అయితే తాను నిర్ణయం తీసేసుకున్నట్లు తేల్చిచెప్పేశారు రాజశేఖర్. వైసీపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు- తెలిపారు. చిలకలూరిపేట ఇన్‌చార్జిగా విడదల రజనీని నియమించడం పట్ల మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. రజనీని వైసీపీ ఇన్‌చార్జిగా నియమించిన నాటి నుంచి వైసీపీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి, అయోధ్యరామిరెడ్డి బుజ్జగించినప్పటికి ఆయన అసంతృప్తిలోనే ఉన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఘోరంగా ఓడిపోయిన రజనీని మరల చిలకలూరిపేట ఇన్‌చార్జిగా ఎలా నియమిస్తారని రాజశేఖర్ ప్రశ్నించారు. చివరకు వైసీపీకి గుడ్‌బై చెప్పేయాలని నిర్ణయించుకున్న ఆయన.. రాజీనామా పత్రాన్ని మండలి ఛైర్మన్‌కు అందజేశారు. కానీ మర్రి రాజశేఖర్ రాజీనామా చేస్తున్నారని తెలిసిన వెంటనే లాబీలో ఆయనతో మాట్లాడేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారు. రాజీనామా చేయాలని నిర్ణయం తీసేసుకున్నట్లు- వారికి తేల్చి చెప్పేశారు రాజశేఖర్. ఇప్పటి వరకూ నలుగురు ఎమ్మెల్సీలు వైసీపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేశారు. మర్రి రాజశేఖర్ రాజీనామాతో వైసీపీ అసంతృప్త ఎమ్మెల్సీల సంఖ్య ఐదుకు చేరింది. అయితే మర్రి రాజశేఖర్ బాటలో మరికొందరు వైసీపీ ఎమ్మెల్సీలు ఉన్నట్లు- తెలుస్తోంది. శాసనమండలి లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ... ప్రస్తుతానికి ఎమ్మెల్సీగా రాజీనామా చేసినట్లు తెలిపారు. వెంటనే ఆమోదించాలని కూడా ఛైర్మన్‌ను కోరానన్నారు. ఇప్పుడు చిలకలూరిపేట వెళ్లి వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్లు- చెప్పారు. కార్యకర్తలతో మాట్లాడాక భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. ఆ తర్వాత రాజీనామాకు గల కారణాలపై అన్ని విషయాలు వెల్లడిస్తానని మర్రి రాజశేఖర్ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన ముగ్గురు ఎమ్మెల్సీలు.. ఛైర్మన్‌ను కలిసి రాజీనామాలను ఆమోదించాలని డిమాండ్ చేశారు. బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళం వెంకట రమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేయగా.. ఇంతవరకు వారి రాజీనామాను ఛైర్మన్ ఆమోదించలేదు. దీనిపై స్పందించిన ఛైర్మన్ త్వరలోనే పరిశీలిస్తామని చెప్పారు. తమ రాజీనామాలను ఆమోదించాల్సిందేనని ఎమ్మెల్సీలు పట్టుబట్టారు.

# హైడ్రా పేరుతో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు : కమిషనర్ ఏవీ రంగనాథ్

హైదరాబాద్,మార్చి19(నేటి ఫోకస్‌న్యూస్):

హైడ్రా పేరిట ఎవరైనా లావాదేవీలు చేసినా, అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలుంటాయని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. ఆధారాలుంటే తన దృష్టికి తీసుకురావాలని, నిరూపణ అయిన పక్షంలో హైడ్రా ఉద్యోగులైతే సస్పెండ్ చేయడంతోపాటు కఠిన చర్యలుంటాయన్నారు. ఏసీబీ, విజిలెన్స్, స్థానిక పోలీస్ స్టేషన్లలోనూ ఫిర్యాదు చేయవచ్చన్నారు. నోటీసులు ఇచ్చి హైడ్రా లావాదేవీలు చేస్తుందన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపణలపై మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో రంగనాథ్ స్పష్టతనిచ్చారు. హైడ్రా పేరు చెప్పి వసూళ్లకు పాల్పడే ఎవరినీ వదలబోమని, అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని రంగనాథ్ హెచ్చరించారు.

# కాంగ్రెస్ అసమర్థతతో రైతులకు ఇబ్బందులు

## రేవంత్ కళ్లు తెపిరిపించేందుకు ఎండిపోయిన వరితో వచ్చాం : కేటీఆర్

హైదరాబాద్,మార్చి19(నేటి ఫోకస్‌న్యూస్):

సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత పాలనతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. రుణమాఫీ కాక, రైతుబంధు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. గోదావరి, కృష్ణ నదిలో నీళ్ళు సక్రమంగా వాడుకోలేక పంటలు ఎండబెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం, రేవంత్ రెడ్డి కళ్ళు తెరిపించేందుకు ఎండిపోయిన వరితో నిరసన తెలుపుతున్నామన్నారు. సకాలంలో వర్షాలు పడ్డాయని.. కానీ ప్రాజెక్టుల్లో నీళ్లు నింపలేదని విమర్శించారు. మేడిగడ్డ ఎండబెట్టి సిగ్గులేకుండా ఇసుక అమ్మకాలు చేస్తోందని ఫైర్ అయ్యారు. 36 శాతం కృష్ణ జాలలు వాడుకోంది గత బీఆర్ఎస్ ప్రభుత్వం అని చెప్పుకొచ్చారు. కిందకి నీళ్లు వదిలి చంద్రబాబు మీద ప్రేమతో ఇక్కడ పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. వరి చెళ్ళలో మేకలు గొర్రెలు మేస్తున్నాయన్నారు. దేవాదుల పంపులు ఆరు కోట్లు ఇస్తే నీళ్ళు వదిలే అవకాశం ఉండేదన్నారు. కానీ అందులో కమిషన్ రాదు కాబట్టి అవి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతోందని వ్యాఖ్యలు చేశారు. కాలం తెచ్చిన కరువు కాదు ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ విమర్శలు గుప్పించారు. ఎక్కడెక్కడ లక్షల పంటలు ఎండిపోయాయో ఆ రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చెరువులు నింపలేని తెలివి తక్కువతనం, పాడైన బ్యారేజ్ రిపేర్ చేయకుండా తెలివి తక్కువతనంతో ప్రభుత్వం సిగ్గులేని చర్యలకు పాల్పడుతోందన్నారు. పంటలు ఎండిపోయిన ప్రాంతాల్లో తాము పర్యటిస్తామన్నారు. ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# బడ్జెట్‌లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శలు

హైదరాబాద్,మార్చి19(నేటి ఫోకస్‌న్యూస్):

తెలంగాణ బడ్జెట్ లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చెప్పిన మాటలే చెప్పడం తప్ప.. అందులో ఎలాంటి నిజాలు లేవన్నారు. ప్రభుత్వం కట్టిన అప్పు 30 వేల కోట్ల రూపాయలు మాత్రమే.. కానీ, లక్ష 40,000 కోట్లు- అప్పు కట్టినమని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు.. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 4, 37,000 కోట్ల రూపాయల అప్పు ఉంది.. కానీ, ఏడు లక్షల కోట్ల అప్పు అని కేసీఆర్ ప్రభుత్వంపై నిందలు వేశారు.. బడ్జెట్ బుక్ లో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినవన్నీ అబద్ధాలని తేలింది అని కవిత మండిపడ్డారు. ఇక, బడ్జెట్ లో ఆత్మస్తుతి, పరనింద తప్ప ఏం లేదని మండలి విపక్ష నేత మధుసూదనాచారి తెలిపారు. శుష్క ప్రియాలు, శూన్య హస్తాలే కనిపించాయి.. ఎన్నో హామీలను ఇచ్చి.. అన్ని తుంగలో తొక్కి.. ఆశల మీద నీళ్లు చల్లారు అని ఆరోపించారు. వైద్య, విద్య, మహిళ సంక్షేమంలో సరైన న్యాయం జరగలేదు.. రాష్ట్రాన్ని ఛిద్రం చేసి ఇబ్బందుల్లోకి నెట్టారు.. ఇది తిరోగమన బడ్జెట్ అని ఆయన పేర్కొన్నారు. కాగా, గత పదేళ్లలో కావాల్సిన నిధులు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టులను నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వం.. అవగాహన రాహిత్యం వల్ల కాంగ్రెస్ చేతగాని తనం వల్ల ప్రజలు నష్టపోతున్నారు అని మండిపడ్డారు. ఎండిపోయిన లక్ష ఎకరాలకు నష్ట పరిహారం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.

# బిల్‌గేట్స్‌తో చంద్రబాబు భేటీ

## ఎపి అభివృద్ధికి సహకారం అందించాలని వినతి

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 19:

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఢిల్లీలో సుమారు 40 నిమిషాల పాటు వీరిద్దరు సమావేశం అయ్యారు. భేటీ అనంతరం బిల్‌గేట్స్‌తో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. బిల్ గేట్స్‌తో అద్భుతమైన సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపాం. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రిడిక్టివ్ అనలిటిక్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చించాం. స్వర్ణ ఆంధ్రప్రదేశ్-2047 దార్శనికతను సాకారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. గేట్స్ ఫౌండేషన్‌తో ఈ భాగస్వామ్యం మన ప్రజలను శక్తిమంతం చేయడంతో పాటు- ఈ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నేను విశ్వసిస్తున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు చంద్రబాబు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో భాగంగా బిల్‌గేట్స్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై బిల్‌గేట్స్‌తో చంద్రబాబు చర్చించారు. ఏపీ అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపామన్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చించామంటూ చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారానికి కట్టుబడి ఉన్నామని, స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధించడంలో బిల్‌గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం కీలకం కాబోతుందన్నారు. 1995 నుంచి బిల్‌గేట్స్‌తో మంచి సంబంధాలున్నాయి. ఏపీ అభివృద్ధికి బిల్‌గేట్స్ సహకారం అందించడం సంతోషంగా ఉందంటూ పోస్ట్ చేశారు. ఏపీకి రావాల్సిందిగా బిల్‌గేట్స్‌ను సీఎం చంద్రబాబు కోరారు. అమరావతి, తిరుపతిలో పర్యటించాలని కోరారు.

# ప్రియుడితో కలసి భర్తను హత్య చేసిన భార్య

## ముక్కలుగా చేసి..డ్రమ్ములో వేసి సిమెంట్ పూత

## యూపిలో వెలుగు చూసిన దారుణ ఘటన

లక్నో, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 19:

తన కూతురు పుట్టిన రోజు వేడుకల కోసం విదేశాల నుంచి ఇంటికి వచ్చిన భర్తను.. తన ప్రియుడితో కలిసి భార్య హత్య చేసి.. ముక్కలుగా చేసి సిమెంట్ వేసి ప్యాక్ చేసింది. ఈ దారుణ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీరట్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మీరట్‌లోని బ్రహ్మపురి ఇంద్రానగర్ ఫేజ్ 2కి చెందిన సౌరభ్ కుమార్ 2016లో గౌరీపురానికి చెందిన ముస్కాన్ రస్తోగిని ప్రేమ వివాహం చేసుకున్నారు. అయితే తాను భార్యతో కలిసి ఉండటం కోసం తన మర్చెంట్ నేవీ ఉద్యోగాన్ని వదిలేశాడు సౌరభ్. ఈ విషయం అతని కుటు-ంబసభ్యులకు నచ్చకపోవడంతో సౌరభ్ తన భార్యతో కలిసి వేరే కాపురం పెట్టాడు. 2019లో వీరికి కూతురు పుట్టింది. అయితే అంతకు ముందే ముస్కాన్‌కి సాహిల్ శుక్లా అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఉందని సౌరభ్‌కు తెలిసింది. దీంతో వీరిద్దరు విడాకుల వరకూ వెళ్లారు. కానీ, కూతురి భవిష్యత్తు గురించి ఆలోచించి సౌరభ్ మళ్లీ 2023లో మర్చెంట్ నేవీ ఉద్యోగంలో చేరాడు. ఈ క్రమంలో అతను దేశం వదలి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. కూతురి పుట్టిన రోజు కోసం ఫిబ్రవరి 24వ తేదీన సౌరభ్ భారత్‌కు వచ్చాడు. కానీ, అప్పటికే ప్రేమలో చాలా దూరం వెళ్లిన ముస్కాన్, సాహిల్.. సౌరభ్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. మార్చి 4వ తేదీన ముస్కాన్ సౌరభ్ తినే ఆహారంలో మత్తుమందు కలిపింది. దీంతో అతను గాఢనిద్రలోకి జారుకోగానే సాహిల్ కత్తితో హత్య చేశాడు. ఆ తర్వాత శరీరాన్ని 15 భాగాలుగా నరికి ఓ డ్రమ్ములో వేసి.. సిమెంట్‌తో దాన్ని సీల్ చేశారు. సౌరభ్ గురించి చుట్టు-పక్కల వాళ్లు ప్రశ్నిస్తారని.. తన భర్తతో కలిసి టూర్‌కి వెళ్తున్నట్లు- చెప్పి.. ప్రియుడితో కలిసి వెళ్లింది. అయితే ఎన్నిరోజులైన సౌరభ్ ఫోన్ ఎత్తకపోవడంతో కుటుంబసభ్యులకు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ముస్కాన్, సాహిల్‌లను అదుపులోకి తీసుకొని విచారించగా.. వాళ్లు చేసిన దారుణాన్ని బయటపెట్టారు. పోలీసులు ఆ డ్రమ్‌లోని సిమెంట్‌ను బద్దలుగొట్టి సౌరభ్ శరీర భాగాలను బయటకు తీసి పోస్ట్ మార్టంకు తరలించారు. ముస్కాన్, సాహిల్‌లను కోర్టులో ప్రవేశపెట్టనున్నారు పోలీసులు.

నేటి ఫోకస్ న్యూస్



## ఆకట్టుకుంటున్న 'కోర్టు' మూవీ

# ముద్దుగుమ్మ శ్రీదేవి..

కోర్టు మూవీలో జాబిలి పాత్రలో తన నటనతో అందరినీ మాయ చేస్తున్న ముద్దుగుమ్మ శ్రీదేవి. ఈ అమ్మడుగు గురించి ఎంత చెప్పినా తక్కువే. తళుక్కుమనే అందం ఈ బ్యూటీ సొంతం. కోర్టు మూవీ రిలీజైన తర్వాత ఈ బ్యూటీ గురించి నెటిజన్స్ తెగ వెతికేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ బ్యూటీ కొన్ని ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. అందాల ముద్దుగుమ్మ శ్రీదేవి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. నాని నిర్మాతగా ప్రియదర్శి ప్రధాన పాత్రలో తెరకెక్కిన కోర్టు మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఇందులో పేదింటి అమ్మాయిగా శ్రీదేవి జాబిలి పాత్రలో నటించి తన పాత్రకు ప్రాణం పోసిందనే చెప్పాలి. దీంతో శ్రీదేవి నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయితుండటంతో చాలా మంది ఎవరు ఈ బ్యూటీ అంటూ నెట్టింట తెగ సెర్చ్ చేస్తున్నారు. అయితే కోర్టు మూవీలో జాబిల్లి పాత్రలో మెరిసిన చిన్నది ఏపీలోని కాకినాడకు చెందిన తెలుగు అమ్మాయినే ఈ ముద్దుగుమ్మనంట. దీంతో ఈ బ్యూటీ గురించి నెట్టింట్లో తెగ సెర్చ్ చేయగా జాబిలి పాత ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో బ్యూటీ అందానికి ప్రతి ఒక్కరూ ఫ్యాన్ అయిపోతున్నారు. ఈ మూవీతోనే ఈ చిన్నది కుర్రకారు క్రష్ అయ్యిపోయింది.



# షారూఖ్‌తో సుకుమార్ సినిమా?



పుష్ప ది రూల్ సినిమాతో నేషన్ వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు సుకుమార్. అయితే ఈ ప్రాజెక్ట్ అనంతరం సుకుమార్ ఎవరితో సినిమా చేయబోతున్నాడా అని మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ సినీ వర్గాల ప్రకారం సుకుమార్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ రామ్ చరణ్‌తో '17' చేస్తాడని అంటుండగా.. మరోవైపు 'పుష్ప 3' కథ రాసే పనిలో ఉన్నడని టాక్ వినిపిస్తుంది. ఇదిలావుంటే.. ఈ రెండు కాకుండా మరో క్రేజీ పాన్ ఇండియా కాంబో తెరమీదకు వచ్చింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్, దర్శకుడు సుకుమార్ కలిసి ఒక ప్రాజెక్ట్ చేయబోతున్నారని ప్రస్తుతం వార్తలు వైరల్ అవుతున్నాయి. వీరిద్దరు కలిసి ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం చేతులు కలపబోతున్నట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే సుకుమార్ పేరు బాలీవుడ్‌లో మారుమోగడం ఖాయం. రూరల్ విలేజ్ బ్యాక్‌డ్రాప్ కథతో ఈ సినిమా రాబోతుండగా.. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాలో షారుఖ్ ఖాన్‌ను విలన్ పాత్రలో చూపించే ఆలోచనలో సుకుమార్ ఉన్నట్లు సమాచారం. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.






## వరుస సినిమాలతో

# స్పీడ్ పెంచిన రితికా సింగ్..

చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్‌లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. విక్టరీ వెంకటేశ్ నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రితికా సింగ్. ఈ మూవీ తర్వాత అంతగా ఆఫర్స్ రాలేదు.. తెలుగులో పెద్దగా కనిపించక పోయినా తమిళ్‌లో సినిమాలు చేస్తుం ది. చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్‌లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. ఇప్పుడు తెలుగుతోపాటు తమిళం, మలయాళం చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకుంటుంది. గురు సినిమా తర్వాత తర్వాత విజయ్ సేతుపతితో కలిసి ఆండవన్ కట్టలై, అలాగే రాఘవ లారెన్స్ సరసన శివలింగ సినిమాల్లో నటించింది రితిక. ఈ రెండు చిత్రాలు కూడా హిట్‌గా నిలిచాయి. గురు తర్వాత నేరుగా మరే తెలుగు సినిమాలోనూ నటించలేదు రితిక. కేవలం నీవెవ్వరో అనే సినిమాలో కనిపించింది. ఇక ఈ ముద్దుగుమ్మ చివరిగా రజనీకాంత్ వెట్టయాన్ సినిమాలో నటించింది. వెట్టయాన్ చిత్రంలో కీలకపాత్ర పోషించింది. ఇందులో పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా ఆకట్టుకుందీ అందాల తార. సినిమాల సంగతి పక్కన పెడితే.. రితిక సోషల్ మీడియలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ చేసే వర్కౌట్లకు అభిమానులు, నెటిజన్లు ఆశ్చర్యపోతుంటారు. అలాగే కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంటుంది ఈ వయ్యారి భామ. తాజాగా షేర్ చేసిన ఫోటోలు వైరల్‌గా మారాయి.

# హయ్యెస్ట్ ట్యాక్స్ చెల్లించిన బిగ్‌బీ



బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. అత్యధిక పన్ను చెల్లిస్తున్న సెలబ్రిటీగా చరిత్రకెక్కాడు. 2024-2025 సంవత్సరానికి బిగ్ బీ అమితాబ్.. సుమారు 120 కోట్ల ఆదాయ పన్ను చెల్లించారు. పన్ను చెల్లింపుల్లో ఆయన షారూక్ ఖాన్, విజయ్‌లను దాటేశారు. గత ఏడాది షారూక్ ఖాన్ 92కోట్ల ట్యాక్స్ చెల్లించారు. అయితే ఇప్పుడు ఆ రికార్డును బాలీవుడ్ నటుడు అమితాబ్ చెరిపేశారు. 82 ఏళ్ల ఆ స్టార్ నటుడు 2024-25 సంవత్సరానికి 120 కోట్ల పన్ను కట్టారు. కల్కి 2898 ఏడీ, వెట్టియాన్ చిత్రాల్లో అమితాబ్ నటనపై ప్రశంసలు కురిశాయి. బ్రాండ్ ఎండోర్స్‌మెంట్లతోనూ బిగ్ బీ ఆర్జన రెట్టింపు అయ్యింది. కౌన్ బనేగా కరోడ్‌పతి సీజన్ 16 ద్వారా కూడా ఆయన ఆదాయం పెరిగింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వార కూడా అమితాబ్ తన ఆదాయాన్ని పెంచుకున్నది. చిత్రాలు, టాప్ బ్రాండ్లకు ప్రమోటర్‌గా అమితాబ్ అత్యధిక స్థాయిలో ఆర్జిస్తున్నారు. అయితే 2024-25 సంవత్సరానికి ఆయన సుమారు 350 కోట్లు ఆర్జించినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఫిల్మ్ ఇండస్ట్రీకి చెందిన వ్యక్తుల్లో అత్యధికంగా ఆర్జిస్తున్న ఆర్టిస్టుగా అమితాబ్ నిలిచారు. పన్ను చెల్లింపుల్లో దేశ ప్రజలకు అమితాబ్ రోల్‌మోడల్‌గా ఉంటాడని ఓ వ్యక్తి తెలిపారు. సెక్షన్ 84, కల్కి 2898 ఏడీ సీక్వెల్‌లో కూడా అమితాబ్ నటిస్తున్నాడు.



# మహేశ్‌బాబు సినిమాలో ప్రియాంక చోప్రా క్యారెక్టర్ లీక్..

దర్శకధీరుడు రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ29 అనే చిత్రం స్లో అండ్ స్టడీగా చిత్రీకరణ జరుపుకుంటుంది. ఒడిశాలో ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటున్నట్టు తెలుస్తుండగా, అక్కడ షూట్ ప్రారంభించిన మొదటి రోజే ఓ వీడియో లీక్ అయింది. జక్కన్న తీసిన సీన్స్ అన్ని లీక్ కావడంతో ఆయన షూటింగ్‌లో ఇప్పుడు చాలా స్ట్రిక్ట్ యాక్షన్ అమలు చేస్తున్నట్టు తెలుస్తుంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఇందులో ప్రియాంక చోప్రా ముఖ్య పాత్ర పోషిస్తుండగా, ఆమెని నెగెటివ్‌గా జక్కన్న చూపించబోతున్నట్టు సమాచారం. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది ఇంకా అధికారిక ప్రకటన రాని నేపథ్యంలో ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. రాజమౌళి సినిమా అంటే ట్విస్ట్‌లు మాములుగా ఉండవు. ఏది చేసిన కూడా అది సంచలనమే అవుతుంది. ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ వార్తలలో నిజమెంత ఉందనేది తెలియాల్సి ఉంది. ఇక రాజమౌళి తన సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు కేవలం నటన, టెక్నికల్ అంశాల్లోనే కాకుండా సెట్‌లో క్రమశిక్షణ మరియు పర్యావరణంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారనే విషయం మనకు తెలిసిందే. ఇది మరోసారి వెల్లడైంది. మహేష్‌తో షూటింగ్ చేస్తున్న ఆ లోకేషన్‌లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించారు. కఠిన నిబంధనలతో షూటింగ్ ఈ మూవీ సెట్‌లో రాజమౌళి అమలు చేస్తున్నట్లు తెలుస్తుంది. హీరో మహేష్ బాబుకు ఇద్దరూ ప్రియాంక చోప్రా కు ఇద్దరు అసిస్టెంట్లకు మాత్రమే లొకేషన్లో పర్మిషన్ ఇవ్వగ మిగతా ఆర్టిస్టులకు ఒక్కొక్కరికి ఒక అసిస్టెంట్ మాత్రమే అనుమతిచ్చారట జక్కన్న. నిజానికి ప్రియాంక చోప్రా కు మేకప్ మరియు వ్యక్తిగత సహాయకులగా దాదాపు 13 మంది ఉంటారు కానీ ఈ సెట్లో కేవలం ఇద్దరికీ మాత్రమే అనుమతి ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ ఒడిశా లోని కోరాపూట్ జిల్లాలో జరుగుతుంది.